# కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుపై హర్షం


కాజీపేట చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం


మడికొండలో సంబురాలు జరుపుకుంటున్న నాయకులు


కాజీపేట రూరల్: దర్గా సెంటర్‌లో బాణసంచా కాలుస్తున్న నాయకులు

**కాజీపేట:** రాష్ట్రంలో కాంగ్రెస్ కొలువుదీరడం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని హర్షిస్తూ కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. సోనియాగాంధీ చిత్రపటానికి కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, భరత్, అరూరి సాంబయ్య, లలిత, కొండా శివ తదితరులు పాల్గొన్నారు.

**క్రైస్తవుల ప్రార్థనలు**

**కాజీపేట:** సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని తెలుగు బాప్టిస్ట్ కన్వెన్షన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి రెవ డాక్టర్ ఎం.జోసెఫ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రేవంత్ పేరుపై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వరంగల్ ట్రైసిటీకి చెందిన సంఘం ముఖ్య నాయకులతో పాటు డాక్టర్ శ్యామ్, డాక్టర్ ఎల్లా, డాక్టర్ కట్ట మోజెస్, ఎంవీ.లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

**మడికొండలో..**

**మడికొండ:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడబోయిన ప్రభాకర్, బిల్ల రవీందర్, దుబాసి పద్మారావు, రొడ్డ దయాకర్, కుర్ల మోహన్, తొట్ల రాజుయాదవ్, నీలం వేణుయాదవ్, కొప్పుల నవీన్‌యాదవ్, బైరి లింగమూర్తి, లూమేష్, వెంకటేశ్వర్లు, రఘుచందర్ పాల్గొన్నారు.

**కాజీపేట దర్గాలో..**

**కాజీపేట రూరల్:** కాజీపేట 48వ డివిజన్ దర్గా సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవిప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్, ఎస్‌కే.అమర్, మట్టెడ కుమార్, బందెల హరిప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేణు, మైనార్టీ నాయకుడు ఇంతియాజ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు లెంకలపల్లి శ్రీను, తాళ్ల తిరుమల్, అంబాల శ్రీను, సత్తి బోయ, చందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పలు గ్రామాల్లో..**

**హసన్‌పర్తి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి, వంగపహాడ్, భీమారం, ఎర్రగట్టు గుట్ట, చింతగట్టు, సీతంపేట, మడిపల్లి, బైరాన్‌పల్లి, మల్లారెడ్డిపల్లి, దేవన్నపేట, నాగారం, పెగడపల్లి, సిద్దాపురం, అర్వపల్లి, ముచ్చర్ల గ్రామాల్లో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, వెంకటస్వామి, సర్పంచ్ సుమలత, విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మార్త రవీందర్, మాజీ ఉప సర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్, మాజీ దేవస్థాన చైర్మన్ రవి, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్ పాల్గొన్నారు.

**ప్రభుత్వానికి రెడ్డి సంఘం శుభాకాంక్షలు**

**హన్మకొండ అర్బన్:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు పోస్టల్‌కాలనీలోని కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 43మంది రెడ్డి కులస్తులు గెలుపొందడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో గంగిడి ప్రభాకర్‌రెడ్డి, నల్ల రాజిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, పింగిళి దేవేందర్ రెడ్డి, విజయప్రకాశ్‌రెడ్డి, గణపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, చందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

**సుబేదారిలో..**

**జులైవాడ:** ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. సుబేదారి ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్‌లో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సదానందం, ఆటో యూనియన్ నాయకులు బోనాల సత్యం, సయ్యద్, రఘుపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.


హసన్‌పర్తి: వంగపహాడ్‌లో..


హన్మకొండ అర్బన్: మాట్లాడుతున్న అర్జుల కిషన్‌రెడ్డి


జులైవాడ: సుబేదారిలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

## క్లుప్తంగా

### సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బ్‌లు

**హసన్‌పర్తి:** 66వ డివిజన్ హసన్‌పర్తిలో సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బ్‌లు అందజేస్తున్నట్లు కార్పొరేటర్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో మీటరుపై రూ.125 చెల్లిస్తే మూడేళ్ల వారంటీతో ఐదు బల్బ్‌లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆసక్తి గల వారు కరెంట్ బిల్లు రసీదు తీసుకుని రావాలని సూచించారు. బంజరుదొడ్డి, సత్యం ఆస్పత్రి, శివాలయం వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### అనిల్‌కుమార్‌కు డాక్టరేట్



**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల పరిశోధకుడు ఏ.అనిల్‌కుమార్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఇంపాక్ట్ ఆఫ్ డిజిటల్ మార్కెటింగ్ ఆన్ కన్జ్యూమర్ బిహేవియర్ – ఏ స్టడీ ఆన్ ఎఫ్‌ఎంసీజీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి అనిల్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ శశిధర్‌రావు పర్యవేక్షణలో అనిల్‌కుమార్ తన పరిశోధనను పూర్తిచేశారు. వరంగల్‌కు చెందిన ఆయన ప్రస్తుతం పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

### రైల్వే ఆలయంలో అన్నదానం



**కాజీపేట రూరల్:** కాజీపేట రైల్వే దేవాలయ హరిహరపుత్ర శ్రీధర్మశాస్తా దేవాలయంలో కాంగ్రెస్ నాయకుడు, గురుస్వామి అరూరి సాంబయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా 600 మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బుర్ర జనార్దన్‌గౌడ్, ఆవాల పురుషోత్తంరెడ్డి, పిల్లల కుమారస్వామి, కోటగిరి సంపత్, బొమ్మర విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### పేకాట శిబిరంపై దాడులు

**హసన్‌పర్తి:** హసన్‌పర్తి మండలం సీతానాగారం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,810 నగదు, నాలుగు ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ గోపి వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



**వరంగల్ చౌరస్తా:** పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి కొండా సురేఖ గురువారం ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త తోపునూరి వీరన్న, అవోపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు మల్యాల వీర మల్లయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

### పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**కమలాపూర్:** మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు అందించారు. ఈ సందర్భంగా ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో 103 మందికి, ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో 73 మందికి మొత్తం 176 మంది విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) పరీక్ష ప్యాడ్లు అందించారు.

### చైర్మన్ పదవికి రాజీనామా

**పరకాల:** రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో పాటు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటమి చెందటంతో పట్టణంలోని కుంకుమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పదవికి గందె వెంకటేశ్వర్లు రాజీనామా చేశారు. గత నాలుగేళ్లుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయన తన పరిపాలన సమయం పూర్తికాకముందే రాజీనామా చేయడంపై భక్తులు విస్మయానికి గురయ్యారు. 10 రోజుల్లో ప్రారంభం కానున్న షష్టి జాతర, నెల రోజుల్లో జరుగనున్న శివ రాత్రి కల్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహించాల్సిన సమయంలో ఆయన రాజీనామా చర్చనీయాంశంగా మారింది.

### చలి పంజా

- శీతల గాలులతో గజగజ వణుకుతున్న ప్రజలు



**ఖిలా వరంగల్:** మిచాంగ్ తుపాను ప్రభావంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చలికి గత మూడు రోజులుగా నగరంతోపాటు గ్రామీణ ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ఈక్రమంలో ఇల్లు వదిలి బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రాత్రి వేళతోపాటు పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. సాయంత్రం అయితే చల్లటి గాలులతో జనం రోడ్డుపైకి రాలేకపోతున్నారు. చలికి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తుపాను ప్రభావంతో ఈనెల మొదటి నుంచి చలి ఎక్కువ కనిపిస్తోందని పలువురు చెబుతున్నారు. ఆకాశంలో మబ్బులతో కారుచీకట్లు కమ్ముకుంటున్నాయి. రైతులు, కూలీలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. నలుగురు కలిసిన చోట చలిమంటలు వేసుకుంటున్నారు. రైతులు తమ పంట పొలాల వద్ద మంటలు ఏర్పాటు చేసుకుని ఉపశమనం పొందుతున్నారు.

### మిత్రుడి కుటుంబానికి చేయూత

**ఆత్మకూరు:** మండల కేంద్రంలో ఇటీవల పరికిరాల సౌందర్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆమె కుమారుడి బాల్యమిత్రులు గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగపురి మహేష్, బయ్య శ్రీధర్, మూల ప్రవీణ్, రేవూరి సుధాకర్‌రెడ్డి, మునుకుంట్ల సతీష్, రాసమల్ల పరమేశ్వర్, బట్టు రవి, అశోక్, మల్లేష్, సంతోష్, మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీకమాస పూజలు


మెట్టుగుట్టపై ఆకాశదీపం వెలిగిస్తున్న అర్చకులు

**మడికొండ:** 46వ డివిజన్ మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఉదయం సంప్రోక్షణ అనంతరం స్వామివారికి ప్రభాతసేవతో వైభవంగా గోపూజ, అఖండ దీపారాధన, ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రామాలయంలో స్వామివారికి విశేష అర్చనలు జరిపించారు. సాయంకాలం హరిహరులకు ఆకాశ దీపోత్సవం, శివాలయంలో ప్రదోషకాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి తెలిపారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


కాజీపేట: పుష్పాలంకరణలో మల్లన్న

**మల్లన్నకు లక్షపూలతో అభిషేకం**

**కాజీపేట:** కార్తీకమాసం చివరి గురువారం కావడంతో కాజీపేట పట్టణంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు స్వామివారికి లక్ష పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఐనవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శివ – శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పుష్పాభిషేకం జరిపించారు. పూజలు ముగిసిన అనంతరం మహిళలు దీపారాధన చేశారు.

## పూర్ణ సమేత అయ్యప్పస్వామి కల్యాణం


కాజీపేటలో అయ్యప్పస్వామి కల్యాణ వేడుకలు


కరీమాబాద్‌లో అయ్యప్పస్వామి శోభాయాత్ర

**కాజీపేట:** కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రం ఆవరణలోని అయ్యప్పస్వామి కల్యాణ వేడుకలను పండితుల మంత్రోచ్ఛరణల మధ్య గురువారం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంతమల్లయ్య శర్మ ఆధ్వర్యంలో పూర్ణాపుష్కలంబ సమేత అయ్యప్పకు వివాహ వేడుకలు జరిపించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అయ్యప్ప మాలధారులు భారీగా తరలివచ్చి వివాహ వేడుకలను తిలకించారు. అయ్యప్పస్వాములతో పాటు భక్తులకు అన్నపూర్ణ భవనంలో భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణశర్మ, సాయి కృష్ణశర్మతో పాటు గురుస్వాములు, భక్తులు పూజలో పాల్గొన్నారు.

**అయ్యప్ప స్వామి శోభాయాత్ర**

**కరీమాబాద్:** ఉర్సు నాగమయ్య కుటీరంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి శోభాయాత్ర (రథయాత్ర) నిర్వహించారు. ఉర్సు బొడ్రాయిలోని శివాంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన యాత్ర.. చిన్న మహంకాళి ఆలయం, కుమ్మరివాడ, జెండా, బొడ్రాయి సెంటర్ మీదుగా నాగేశ్వరస్వామి ఆలయం వరకు సాగింది. ఈ సందర్భంగా చిన్న స్వాముల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, గణపతి, దుర్గాదేవి, శివుడు, మహిషి, రాక్షసుల వేషధారణలో స్వాములు సందడి చేశారు.

## బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గాదె సమ్మయ్య, తదితరులు

**కేయూ క్యాంపస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని, అట్టడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్, అంబేడ్కర్ స్టడీ సెంటర్ మాజీ డైరెక్టర్ గాదె సమ్మయ్య అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఫార్మసీ కళాశాలలో అంబేడ్కర్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి గణిత విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్‌తో కలిసి సమయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ సూచించిన మార్గం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఉషాకిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

**శాయంపేట :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని బీసీఐ సమన్వయ కర్త తిరుపతి అన్నారు. ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్, బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని నేరేడుపల్లిలో గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల కార్మిక చట్టం ఐఎల్ఓ 138 ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలతో వ్యవసాయ పనులు చేయించొద్దని అన్నారు.

## మంత్రి కొండా సురేఖకు పలువురి అభినందనలు


శంభునిపేటలో మాట్లాడుతున్న తన్వీర్

**ఖిలా వరంగల్:** నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖను వరంగల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ సంగరబోయిన చందర్, తదితరులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కరాటే ప్రభాకర్, చిట్టిమల్ల శ్రీనివాస్‌రావు, శామంతుల ఉషశ్రీపద్మ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**నిరుద్యోగుల ఆశలకు ప్రతిబింబం కాంగ్రెస్**

**ఖిలా వరంగల్:** ఓటుతోనే నిరంకుశ పాలనకు చరమగీతం పాడారని, నిరుద్యోగుల ఆశలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిబింబంగా నిలవనుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా కార్యదర్శి ఎంఏకే తన్వీర్, మాజీ అధ్యక్షుడు సోమేశ్వర్‌రావు అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి, మంత్రిగా కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శంభునిపేట జంక్షన్ దూపకుంట రోడ్డులో తెలంగాణ స్టేట్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్, అడ్వొకేట్ ఎండీ.ముస్తైద్ తైసీర్ ఆధ్వర్యంలో గురువారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం ప్రతినిధులు మహ్మద్ నసీర్‌బేగ్, షబ్బీర్, అంకూస్, షఫీయొద్దీన్, మహిమూద్ పాషా, ఖలీల్, హసన్, ముఖీద్ ఖాన్, రబ్బాని, మన్సూర్, ఆఫీస్ హుస్సేన్ మొహిసిన్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకట్రామ జంక్షన్‌లో సంబురాలు**


వరంగల్ వెంకట్రామ జంక్షన్‌లో బాణసంచా కాల్చి సంబురాలు చేసుకుంటున్న నాయకులు

**వరంగల్ చౌరస్తా:** మంత్రిగా కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు వరంగల్ వెంకట్రామ జంక్షన్‌లో మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో గురువారం బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సందెల లాజర్, కూచన రవీందర్, జంగం ప్రభాకర్, గుల్లపల్లి రామకృష్ణ, జస్పీర్ సింగ్, బీ.శ్రీనివాస్, కొండమీది సదానందం, రాజేందర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శారద, నహిమా, జహీరా, దేవసాని కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



**శాయంపేట :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ఆధారంగా పోలీస్‌లు స్వాధీనం చేసుకొని బాధితులకు అందించారు. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. తహరాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముల సమ్మయ్య, పోచారం గ్రామానికి చెందిన కోలెపాక రాకేష్, శాయంపేట గ్రామానికి చెందిన అకినపల్లి అరుణ్‌కుమార్ ఇటీవల సెల్‌ఫోన్‌లు పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ–కాప్స్ రైటర్ రతిష్ సీఈఐఆర్ అప్లికేషన్ గురించి బాధితులకు వివరించగా వారు నమోదు చేశారు.

## ఇరువురు క్రీడాకారులకు అభినందనలు


గోల్డ్‌మెడల్ అందుకుంటున్న శ్రీహరిణి


శ్రావణ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

**హసన్‌పర్తి:** జాతీయస్థాయి కరాటే పోటీలకు హసనపర్తిలోని బాలికల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి శ్రీహరిణి ఎంపికైంది. నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో శ్రీహరిణి పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. ఈనెలలో రెండోవారంలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు శ్రీహరిణి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు సుమతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని హెచ్‌ఎంతో పాటు పీఈటీ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

**సౌత్‌జోన్ ఫుట్‌బాల్ పోటీలకు కేడీసీ విద్యార్థి..**

**విద్యారణ్యపురి:** మంగళూరులోని యానపోయా డీమ్డ్ యూనివర్సిటీలో ఈనెల 9నుంచి 15వరకు జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి వీ.శ్రావణ్‌కుమార్ (బీజెడ్‌సీ సెకండియర్) ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జే.సోమన్న తెలిపారు. ఈమేరకు కళాశాలలో శ్రావణ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సోమన్నతోపాటు కళాశాల గేమ్స్ కమిటీ సభ్యులు డాక్టర్ సంజీవయ్య, సత్యనారాయణ, వెంకటేష్, విజయ్‌పాల్‌రెడ్డి, కమలాకర్ గురువారం అభినందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రదీప, ఏఓ అనిత తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ పరిసరాలను శుభ్రం చేయాలి


వరంగల్ లక్ష్మీపురం మార్కెట్‌లో నిరసన తెలుపుతున్న వ్యాపారులు

- మార్కెట్‌లో వ్యాపారుల నిరసన

**వరంగల్:** వరంగల్ లక్ష్మీపురం మోడల్ మార్కెట్ పరిసరాలు వర్షానికి బురదమయంగా మారాయని, ఈక్రమంలో శుభ్రం చేయాలని వ్యాపారులు కోరారు. ఈమేరకు గురువారం రాత్రి వ్యాపారులు రైతుల వద్ద కొనుగోళ్లను నిలిపివేసి నిరసన తెలిపారు. దాంతో మార్కెట్ అధికారులు వచ్చి మార్కెట్ పరిసరాలను శుభ్రం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి


మాట్లాడుతున్న అరూరి రమేష్

**హసన్‌పర్తి:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్లు, నాయకులకు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. హనుమకొండ హంటర్‌రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, జక్కుల రజిత, సిరంగి సునీల్‌కుమార్, ఆవాల రాధికారెడ్డి, జన్ను షీభారాణి, గుగులోతు దివ్యారాణి, సరోజన, రవినాయక్, అరుణ, తూర్పాటి సులోచన, మాజీ కార్పొరేటర్లు జక్కుల వెంకటేశ్వర్లు, రాజు నాయక్, రైతుబంధు కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.